ప్రకాశం జిల్లా తేది:17.10.2022

**మహిళా పోలీసుల వీక్లీ విధులు మరియు డోర్ టు డోర్ సర్వే పై సమీక్షా సమావేశం నిర్వహించిన ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీమతి మలిక గర్గ్ ఐపియస్ గారు**

**శాంతిభద్రతల పరిరక్షణ, నేర నియంత్రణ కు మహిళా పోలీసులు తమ వంతు కృషి చెయ్యాలి: జిల్లా ఎస్పీ గారు**

**పోలీస్ అధికారులు మహిళా పోలీసుల ద్వారా గ్రామాల్లో సోషల్ ఈవిల్స్ పై సమాచారం పొందుతూ చర్యలు తీసుకోవాలి : జిల్లా ఎస్పీ గారు**

గత వారంలో మహిళా పోలీసుల నిర్వహించిన విధులు మరియు డోర్ టు డోర్ సర్వే వివరాలు వీక్లీ డైరీ పోర్టల్‌లో పొందుపరిచిన తీరుపై పోలీసు అధికారులు మరియు గ్రామ/వార్డు సచివాలయ మహిళా పోలీసులతో ఎస్పీ గారు ఈ రోజు జిల్లా పోలీసు కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.

ఈ సమావేశంలో గ్రామ/వార్డ్ పరిధిలో శాంతి భద్రతలు, నేరాలు అసాంఘిక/చట్ట వ్యతిరేక కార్యకలాపాల మొదలైన వాటిపై సేకరించిన సమాచారం, సైబర్ నేరాలు, లోన్ యాప్స్, ఈవ్ టీజింగ్ పై మహిళా పోలీసులు చేపట్టిన అవగాహన కార్యక్రమాలు మరియు ఇతర అంశాల గురించి వీక్లీ పోర్టల్‌లో నమోదు చేసిన తీరును ఎస్పీ గారు స్వయంగా పరిశీలించి వారు మెరుగైన విధినిర్వహణకు తగిన మార్గదర్శకాలు జారీ చేసారు.

మహిళా పోలీసులు క్షేత్ర స్థాయిలో సివిల్ వివాదాలు, భూతగాదాలు రాజకీయ గొడవలు, పాత కక్షలు, జాబ్ ఫ్రాడ్ లు, పాత ముద్దాయిలు మరియు వారి ప్రస్తుత జీవన విధానం గురించి, నాటుసారా తయారీ, జూదములు, బాల్య వివాహాలు వంటి సోషల్ ఈవిల్స్ పై సమాచారం అధికారులకు తెలియపరచాలని, LHMS సర్వీస్ గురించి, SEB, ACB, సైబర్ క్రైమ్ సంబదించిన టోల్ ఫ్రీ నంబర్లు మరియు ఇతర ఎమర్జెన్సీ నంబర్ల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని, అడాప్షన్ కానిస్టేబుల్ తో పాటు కళాశాలల్లో మగ విద్యార్థులకు పోక్సో చట్టంపై అవగాహన కల్పించాలని, వారంలో వారు చేపట్టిన పలు కార్యక్రమాలు గురించి వీక్లీ పోర్టల్ లో విధిగా పొందుపరచాలని ఆదేశించారు.

పోలీసు స్టేషన్ల అధికారులు మహిళా పోలీసులు విధుల గురించి ఎప్పటికప్పుడు ఇంపుట్స్ ఇస్తూ, వారు వివిధ అంశాలపై ఇచ్చిన సమాచారాన్ని విశ్లేషించి దానికి అనుగుణంగా తగు చర్యలు తీసుకోవాలని, మహిళా పోలీస్ ల వీక్లీ విధుల గురించి పోర్టల్ లో పొందుపరచేలా చూడాలని, జైలు నుండి రిలీజ్ అయ్యిన వ్యక్తులపై మహిళా పోలీసుల ద్వారా ప్రత్యేక నిఘా పెట్టాలని, రానున్న లోక్ అదాలత్ లో రాజీపడదగిన కేసులను లిస్ట్ అవుట్ చేసి, రాజీపడేటట్లు ఇరువర్గాలకు కౌన్సిలింగ్ నిర్వహించాలని, మైనర్ డ్రైవింగ్ కు పాల్పడిన వాహనాలను సీజ్ చేసి వారికి మరియు వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించాలని సూచించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అడిషనల్ ఎస్పీ(అడ్మిన్) కె.నాగేశ్వర రావు గారు, అడిషనల్ ఎస్పీ(క్రైమ్)శ్రీధర్ రావు గారు, DCRB సిఐ యన్. శ్రీకాంత్ బాబు మరియు సిబ్బంది పాల్గొన్నారు.








Recording...
View
SP PRAKASAM
ONGOLE RURAL CIRCLE
TANGUTUR PS
PKM SI MARRIPUDI
kondapi PS
MARKAPUR TOWN PS
PKM SI Maddipadu
SHO_PCHU_PKM
SHO HM PADU PS
PKM CI PODILI
PKM SI JARUGUMALLI PS
SI RACHERLA PS
PKM SI PONNALUR PS
DSP DARSI PKM
1/3
Mute
Stop Video
Security
55
Participants
Chat
Share Screen
Apps
Whiteboards
More
End